# కామెడీ ట్రాజెడీ

స్థలం: కాలేజీహాస్టల్సు.

21-వ షూటింగు.

(సందర్భం: అమావాస్య. అర్ధరాత్రి. సమయం సరిగ్గా చెప్పాలీ, అంటే, పన్నెండుగంటల పదిహేను నిముషాలు. కను చీకటి-కటిక చీకటి మధ్య.)

(దూరంగా "భౌ భౌ భౌ భౌ"

"ఛీ,ఛీ,ఛీ,కర్ర తే, కొట్టు, ఛీఛీ"

ఇవే, అనగా, కుక్క మొరగడమూ దాన్ని అదిలించడమూ ఫేడిన్ అవుతాయి. చివరకి కుక్క మూలుగుతుంది. నిశ్శబ్దం.)

(ఫోటోగ్రాఫర్, లైటింగువిషయంలో సూచన. అమావాస్య అని గ్రహించి చీకటిగావుంచు. కాని ఏదన్నా వొకవ్యక్తి నడుస్తుంటే కనుపించీ కనుపించనట్టుమాత్రం వుండాలి.)

(వ్యక్తావ్యక్తమైన చీకట్లో ఒకవ్యక్తి రొప్పుతుంటూ ప్రవేశిస్తాడు. లాంగ్ షాట్.)

ఒకటో వ్యక్తి: అమ్మయ్య, అయ్యరూ, తలుపు, తలుపు. ఒరేయ్ అయ్యరూ కుక్క తరిమిందిరా బాబూ ఆ సందు మలుపుదగ్గర నుంచి. ఆ తహసీల్దారుగారు కుక్కని కట్టెయ్యడూ! ఎప్పుడూ రాత్రి ఇదేగోల. వెధవకుక్క. తలుపు తియ్య. తలుపు తియ్యరా.

(వెలుతురు కనపడదు కనక తలుపుకొట్టిన చప్పుడు వినబడుతుంది.)

ఒకటో వ్యక్తి: ఒరేయి,తలుపుతియ్యరా. అయ్యరూ. ఏం నిద్దరా, వెధవ నిద్ర. తియ్యరా. ఒరెయ్.

(వరుసగా కొంతసేపు తలుపు తట్టిన చప్పుడు. తరువాత నిశ్శబ్దం. టిక్కుమని చప్పుడు. లైటు వెలుగుతుంది. ఆలైటు ఒక వరండాలోనిదనీ, అది వెలిగితే కొంతి ఆ రూములో పడుకునివున్న వ్యక్తిమీదకు కిటికీగుండా పడుతుందనీ ఫోటోగ్రాఫర్ గ్రహించాలి.)

(లోపలివ్యక్తికి లాంగ్ షాట్. పూర్తిగా రగ్గు కప్పివుంటుంది—మొహంతోకూడా. లైటువయ్యగానే గుర్రుచప్పుడు వినబడుతుంది.)

ఒకటో వ్యక్తి: ఒరెయ్. శతకోపం. తలుపు తియ్యరా, ఒరెయ్. నిద్దరోస్తూంది రా. మరీ అంత మాట పట్టింపు కూడదురా ఒరెయ్. నువ్వు లేటుగా వొస్తే నేను తియ్యనూ తలుపు?

(దబదబదబమని చప్పుడు. మధ్యమధ్య "అయ్యరూ," అనీ "తలుపు తలుపు" అనీ కేకలు. క్లైమాక్సురీచ్ అవుతుంది. అప్పుడు గానీ మ్యూజిక్ డైరక్టరు తలుపు చప్పుడికి సాయంగా ట్యూన్సుఇచ్చాడంటే క్లైమాక్సు గ్యారంటీగా అందుకుంటుంది.)

(క్లోజప్. కదలని మెదలని ముసుగువిగ్రహం.)

ఒకటో వ్యక్తి: కటకటా! శతకోపం! ఎంతదురాగ్రుడవైతివిరా! తలుపు బ్రద్దలు చేయుదమన్నచో ఈ బిల్డింగు కట్టించిన ఇంజనీరుగారు గట్టితలుపులు పెట్టించినాడు గదా! హా లక్ష్మణా!

**శ్రీ ప్రభాకరం**

(ఒకటో వ్యక్తికి క్లోజప్. ఈయన మొహానికి పట్టిన చెమట చేతిరుమాలుతో తుడుచుకుని, రుమాలు పిండెయ్యాలి. మ్యూజిక్ డైరెక్టరు "ఏదీ గతినాకూ" అన్న పాట ట్యూన్‌మాత్రం వాయించాలి.)

ఒకటో వ్యక్తి: (తలుపు కొడుతూ) అయ్యరూ, నీ కడుపు కొయ్య తలుపు తియ్యరా.

(తలుపుచప్పుడు ఆగుతుంది. గుర్రు చప్పుడు వినబడుతుంది.)

(రెండో వ్యక్తికి లాంగ్ షాట్. దూరం నుంచి.)

రెండో వ్యక్తి: ఏయ్, ఏమిటాచప్పుడు? ఇవతల మేమేమన్నా నిద్రపోవాలా? ఎవరా తలుపు కొడుతున్నది? తలుపు విరిగి పోగలదు జాగ్రత్త.

ఒకటో వ్యక్తి: (కంఠం మాత్రం వినిపిస్తుంది) నేనురా, నాయుడూ, ఈ తలుపు విరుగదుగా. ఖర్మం! విరిగిపోతే లోపలి కన్నా పోదును హాయిగా.

నాయుడు (ఇక్కడనుంచీ 'నాయుడు' అనే వ్యవహరిద్దాం) నువ్వురా వెంగళప్పా. ఏం తలుపు తియ్యటంలేదా అయ్యరు గాడు? సరేలే. (నిష్క్రమిస్తాడు)

(ఢ్రరున గుర్రు వినబడుతుంది)

ఒకటో వ్యక్తి (వెంగళప్ప): హా! హాత విధీ! ఏం ఖర్మమొచ్చిందీ! (తలపట్టుకుని వదిలేస్తాడు) ఒరేయ్, అయ్యరూ, తలుపు తియ్యరా. (తలుపు బాదుతున్న చప్పుడు)

(వరండాలో లైట్లు వెలిగాయని ఇందాకానే తెలియజెయ్యబడింది ఇప్పుడు ఫోటోగ్రాఫరు చెయ్యావలిసినపని. అన్ని రూములకీ ఒక లాంగ్ షాట్. మొదటి రూముకీ రెండోరూముకీ క్లోజప్పులు. ఈ రూములలో పడుకున్న మనుష్యులు ఈ చప్పుడు విని, మూలిగి వొత్తిగిల్లి, కొంచెం కదిలి, "అబ్బ, ఏమిటి, గొడవ" అని విసుక్కుని చివరకి లేచికూర్చుని లైటు వెలిగించినట్లు తాపీగా క్లోజప్ చూపించి తరువాత లైట్లు అన్ని రూముల్లోనూ వెలిగినట్లూ, మనుష్యులు తలుపులు తీసుకుని ఇవతలికి వచ్చినట్లూ చూపించాలి ఒకలాంగ్ షాట్‌లో)

**22 వ షూటింగు:**

సందర్భం: అమావాస్యే. అర్ధరాత్రే. సమయంమాత్రం పన్నెండున్నర దాటుతుంది.

(మధ్యని నాయుడూ, చుట్టూ మనుష్యులూ, నాయుడు లుంగీ పైకి విరిచి కట్టాడు. పైని బనీను వేసుకున్నాడు. నాయుడికి ఒక క్లోజప్పు.

నాయుడు: వాడినేం చెయ్యమంటారు. తలుపు తెరిస్తేనా? మీరంతా లేచారే, ఇన్ని రూముల వాళ్ళు! వాడికి వినపడ లేదంటారా తలుపుచప్పుడు? ఈ అయ్యరు గాడికేమొచ్చింది చెప్పండి? వినండి, ఆ గుర్రు. (గుర్రు వినబడాలి' అని వేరే చెప్పనక్కరలేదు)

(గీతారావు: జనంలోంచి వస్తాడు. గీతారావు చారల పైజామా వేసుకున్నాడు. పైనికూడా అల్లాంటిదే ఓపేన్‌షర్టు. లాంగ్ షాట్.)

గీతారావు: ఒరేయ్ నాయుడూ, వాడికి మేలుకొలుపులు పాడితే లేస్తాడనుకుంటాను.

(జనం అంతా ఉల్లాసంగా భేష్ భేష్ అంటారు. భూపాలరాగం సన్నగా లాగుతోంది.)

(మ్యూజిక్ డైరెక్టరూ, నీకు 'షైకా' అయ్యే ఛాన్సు ఏదన్నావుంటే ఇదే. అలా



గన్నామని నాలుగు క్లారిసెట్లూ, అయిదు వీణలూ, ఎనిమిది ఫ్లూట్లూ, పది మద్దెళ్ళూ పెట్టి 'ఆర్కెస్ట్రా' ప్రళయం తీసుకురాకు. ఒక మూత్ ఆర్గనూ, ఒక బుల్ బుల్, ఒక ఫ్లూటూ ఒక తంబురా, చాలు. డైరక్షన్‌తో పాటు ఇదిగో పాట.)

("కస్తూరి రంగ రంగా" ట్యూన్ వేసుకో.)

నాయుడు : 1. పాట. (ఇది ఘంటసాల చేత పాడించవచ్చు.)

అయ్యరూ మేలుకోరా.
అయ్యయ్యో అదేం నిద్దరా!

(క్లోజప్. ముసుగు విగ్రహం కొంచెం కదిలీ కదలనట్లు చలనం చూపిస్తుంది.)

గీతారావు : 1. పాట. (గీతారావు గొంతుకకి సరిపోయేవాడు ఫిలింఫీల్డులో ఒక ప్లేబాక్ ఆర్టిస్టూ లేడు. ఈ సినేరియో రచయితకి వొక్కడికే ఆ గొంతుక వున్నది. అయితే కొంచెం కీచుగొంతుక.)

గీతారావు : (రహస్యం చెపుతూన్నట్టు) 1. పాట.

వయ్యారు లొచ్చారురా
వలపులా
సయ్యాట లాడంగనూ,
వెయ్యారు లిస్తారురా
అయ్యయ్యో
అయ్యరూ లేచిరారా.

(గుర్రు ఆగుతుంది.)

(క్లోజప్—ముసుగు మొద్దు కదుల్తుంది. క్లోజప్—జనం సంభ్రమాశ్చర్యచకితులై చూస్తారు విజయహాసంతో. క్లోజప్—ముసుగు మొద్దు ఒత్తిగిలుతుంది. క్లోజప్—జనం పెదిమ విరుస్తారు.)

జనంలో ఒకడంటాడూ : లాలిపాటకి మేలుకుంటార్రటూ ఎవరైనా? మేలుకొలుపు పాడండి.

నాయుడు : (క్లోజప్) (సకిలిస్తాడు గొంతుక సర్దుకుందుకు) 2 వ పాట.

మేలుకోనుమీ భరత పుత్రుడ,
మేలుకోనుమీ అరవ వీరుడ,
మేలుకోను మీ కుంభకర్ణుడ
మేలుకో వేంరా, ఒరేయ్, మేలుకో॥

క్లోజప్. ఒత్తిగిల్లిన విగ్రహం మొహం మీది ముసుగు కొద్దిగా దిగజారి అయ్యరు మొహం కనబడుతుంది. మాంఛి కసిగా వున్నట్టుగా వుంటుంది మొహం. నాలిక రెండు పెదవుల మధ్యకి తెచ్చి నొక్కి పెట్టి వుంటుంది)

గీతారావు : 2 వ పాట*

తెల్లవారెను కోడికూసెను

(నాయుడు సడెన్‌గా వాచి చూస్తాడు. క్లోజప్ గం 1-5 ని)

తెల్లవారెను కోడికూసెను
మెల్ల మెల్లగ మేలుకోరా
మేలుకొను మీ కుంభకర్ణుడ
తలుపుతియ్యగనూ.

(పాటపాడుతున్నంతసేపూ లాంగ్ షాట్. ముసుగు మొద్దు కదలదు. మెదలదు)

నాయుడు : 3 వ పాట*

చిటపట చినుకులు
దుప్పటి తడిసెను
తలుపుతియ్యవే, భామా.
గోవర్ధనగిరి
గోవుల గాచెడి
గోపాలకృష్ణమ్మ, నేనే
గోవుల గాచేది నేనే

గీతారావు : (గొంతుక ఇంకా కీచుగా పెట్టి)

"హా, నాదా, నాకేటిదెచ్చావ్?"

(ఈపాట పాడుతున్నంత సేపూ

*ఈపాటలు రచయితవి కావు. కాని వాటి అమూల్యావసరాన్ని గుర్తించి రచయిత సంగ్రహించినవని రచయితే చెప్పుకుంటున్నాడు. దీన్ని ఏ డైరెక్టరూ ఆక్షేపించడానికి వీల్లేదు.

అగ్ని మాపక దళం వారి ఆఫీసులోని టెలిఫోను గణ గణా, గణగణా మోగింది. అధికారి ఒకడు, ఎక్కడ ఎవరి కొంపకు నిప్పు అంటు కొందో నన్న దిగులుకొద్దీ గబగబా రిసీవర్ పైకి ఎత్తి "హల్లో"అన్నాడు.

"హల్లో! అది ఫైర్ సర్వీస్ ఆఫీసేనా?"

"అవునండి."

"మా డం డి! నేను క్రొత్తగా యిల్లు కట్టించు కొన్నాను."

"అయితే...?"

"ఆయింటి చుట్టూ ఎంతో డబ్బు ఖర్చుపెట్టి ఎక్కడలేని పూల మొక్కలు తెప్పించి వేయించాను."

"పూలమొక్కల విషయం మాకు చెప్పుతా రెందు కండీ?"

"ఆ! మరేం లేదు - మా యింటి ప్రక్కయింటికి నిప్పు అంటుకొంది. మీరందరూ ఎల్లాగు యిక్కడికి వచ్చిపడి మాపూల మొక్కలన్నీ ధ్వంసం చేసేస్తారేమో నని...!!!"

# కామెడిలో ట్రాజిడీ

నాయుడు హావభావాలు ప్రదర్శిస్తూ వుంటాడు. గీతారావుకూడా. మొద్దు కదలదు)

నాయుడు: ఒక అరవపాట ఎత్తుకుందాం.

బాలన్ కరుణై పురివాన్ నంద
బాలన్ కరుణై పురివాన్ నందబాలన్
స రి గ మ ప ద నందబాలన్—
రి స గ మ ప ద నందబాలన్...
రీ సా రి గమ పద నందబాలన్. సారీగమ పదా నిదరిగరీ పమదపా రిగమపద నంద బాలన్...

(విగ్రహం కదలదు కాని కాలివేళ్ళు మాత్రం పాటకి తాళం వేస్తూన్నట్లు కదుల్తూ వుంటాయ్.)

లాంగ్ షాట్

నాయుడు: ఒరేయ్, వెంగళప్పా. ఏం లాభంలేదు. వీడు మేలుకునివుండి, తలుపు తియ్యడం ఇష్టంలేక నాటక మాడుతున్నాడు. మాదారిని మేం పోతున్నాం. రండి పోదాం.

వెంగళప్ప: (తొందరగా) నాయుడూ, మ వ్వల్లాగంటే ఎల్లాగ చెప్పు? నేను రాత్రికి నిద్రపోవాలా?

నాయుడు: లేకపోతే నా రూముకిరా పడుకుందువుగాని.

గీతారావు: అయినాగానీ వీడిని లేపడానికి మార్గం లేదంటారా.

నాయుడు: ఎందుకు లేదూ. ఏరా మీ రూములో ఎవరిదగ్గరైనా మూడు నాలు గడుగుల లాఠీ వుందా?

(క్లోజప్. ముసుగు విగ్రహం గభీమని కదుల్తుంది. బోర్లా పడుకుంటుంది ముసుగు పూర్తిగా లాక్కొని.)

(నిశ్శబ్దం)

నాయుడు: ఎవడిదగ్గరా లేదూ లాక లాఠీ? ఆచారీ మీ గదిలోకి వెళ్ళి గొడుగు ఇల్లా పట్టుకురా.

వెంగళప్ప: ఒరేయ్, అయ్యరూ, సిమ్మన్ గుడి పెతకోపయ్యరూ, తలుపు తియ్యరా గొడుగు కర్రతో తంతాడు గావును నిన్ను!

(ముసుగు విగ్రహం ఒక్కమాటు సర్దుకున్నట్టు ఝాడించుకుని నిశ్చలంగా బోర్లా పడుకుంటుంది.)

23 వ షూటింగ్.

సందర్భం: ఇందాకటి సందర్భమే.

(గొడుగుకర్ర కొంకీ వున్న వైపు అయ్యరు కొయ్యంపు కొటులోని ఖాళీకి తగిలించి వుంటుంది. గొడుగు కొస నాయుడి చేతిలో వుంటుంది.)

నాయుడు: వీడిని కిటికీకి దగ్గరగా మంచంతో పాటు ఈడిస్తే కాళ్ళూ చేతులూ దొరక పుచ్చుకుని లేపవచ్చు. (స్టెడీ!)

(అసలు మంచిఘ్ఘ్యాచరువున్న కమేరామాన్ చక్కని క్లోజప్పులు తీస్తాడిఘట్టంలో)

(నాయుడు గొడుగు చివర పట్టుకుని గట్టిగా లాగుతాడు పళ్లుబిగించి, కళ్లుపెద్దవి చేసి; లాభంలేదు)

నాయుడు: ఒరేయ్, గీతారావూ నా నడుంపట్టుకుని లాగు.

గీతారావు: (అల్లాచేస్తూ) ఆచారీ, నా నడుం పట్టుకో

(ఇల్లాగ ఒక గొలుసులా తయారై మంచం లాగడానికి ప్రయత్నిస్తారు. అందరి మొహాలూ వేరేవేరే చూపించాలి వాళ్లు లాగుతున్నప్పుడు. అప్పుడుగానీ వాళ్లెంత బలంగా లాగుతున్నారో ఆడియన్సుకి తెలియదు)

(మంచం కదలదు. సినీమా జాగ్రత్తగా చూసే ప్రేక్షకుడికి మాత్రం ముసుగులోని విగ్రహంకూడా కొంతబలం వుపయోగించి తన నిశ్చలతని రక్షించుకుంటున్నట్టు కనపడకతప్పదు.)

(గొడుగు ఫెళఫెళ్లాడి గొడుగుకామ మంచానికి తగులుకుని మిగిలినగుడ్డ నాయుడి చేతులో మిగలగా ఫోర్సుమూలాన నాయుడూ అతని నడుంపట్టుకు లాగుతున్న అందరూ కిందపడతారు.)

(నాయుడు మెల్లిగా లేచికూర్చుంటాడు)

వెంగళప్ప: (క్లోజప్) (శోకకరుణ రసాలు మూర్తీభవించగా ఏడుపు మొహంతో) ఏందారిరా?!

(లాంగ్ షాట్) నాయుడు: గోదారి! పోరా! పోయి నాలుగురాళ్లు తీసుకురా!

* * *

(నాయుడి చేతులో రాళ్లుంటై)

నాయుడు: దుర్యోధనుడు ద్వైపాయన హ్రదంలో దాక్కొని మాట్లాడకుండా కూర్చున్నట్టు, ఖర్మ మేం కాలింది

(22-వ పేజీ చూడండి)



రవి సోప్

మీ ముఖ వర్చస్సును కాపాడి వికాసమును పెంపొందించును.

సోల్ ఏజంట్లు:

ది న్యూ స్టార్ & కో

తండియార్పేట : మద్రాసు-21

ఒక పెద్ద హోటల్లో మిత్ర బృందం ఒకటి అనుకోకుండా ఒకనాటి సాయంకాలం సమావేశమైంది. అందులో ఒక ప్రబుద్ధుడు యింకెవ్వరినీ మాట్లాడనీయకుండా ఎంతసేపూ తాను 'యివి చెసెయ్యగలను; అవి చేసెయ్యగలను' అంటూ తెగ వాగేస్తున్నాడు.

ఈధోరణి అంతా చూసి వాళ్లల్లో ఒక బుద్ధిమంతుడికి వొళ్లు మండుకొచ్చి "అదికాదు మిత్రమా! ఇవి చెయ్యగలను, అవి చెయ్యగలను చెప్పకుపోతుంటే యిది ఎప్పటికి తెము లను? అందుకని నువ్వు ఏం చెయ్యలేవో అవే చెప్పరాదూ?" అన్నాడు.

ఆ వాగుడుకాయ ఒక క్షణం ఆలోచించి "అల్లాగైతే సరే! నేను చెయ్యలేని పనుల్లో మొదటిది - ఈహోటల్ బిల్లు చెల్లించకలేకపోవటం!" అన్నాడు.

# ★ చరిత్రకందని వెంకయ్య ★

దిగా పాడుబడ్డ గుడిలో ప్రవేశించి మాయమయ్యాడు.

వెంకయ్యకు సందేహాలన్నీ తీరిపోయాయి. అర్ధరాత్రి, అమావాస్య చీకట్లో ఇంత నిర్భయంగా ఈ గుడికి వచ్చే వ్యక్తి తప్పకుండా దొంగే అయివుంటాడు. ఘూర్కా వాడిని తనతో రమ్మన్నట్టుగా సైగచేసి తప్పటడుగులు వేసుకుంటూ గుడి వెనక్కు చేరుకున్నారు. లోపల ఖంగు ఖంగుమని శబ్దమైంది. ఘూర్కా ఉన్నట్టుండి తుపుక్కున తుమ్మాడు. వెంకయ్య అదిరిపడి గుడిద్వారం దగ్గిరికి పరుగెత్తిపొంచాడు. లోపల వున్న వ్యక్తి 'అవుకే రహిమాన్ అవుకే' అంటూ నిర్భయంగా బయటికొచ్చి ఎదుట నిలబడిఉన్న ఇద్దరు అపరిచితులను చూసి నిలువునా స్తంభించిపోయాడు. ఒక్క ఉదుటున లంఘించి ఘూర్కా వాడు గట్టిగా నడుము వాటేసుకొన్నాడు. వెంకయ్య రెండు చేతులూ విరిచికట్టి ఘూర్కా కప్పగించి ఆ గుడంతా కళ్లతో తమిడాడు. మూలగా ఒక మూటున్నది. దాంట్లో ఏవో నగలు నాణ్యాలు, ఉన్నట్టుగా తోచి నిక్కరు జేబులో భద్రంజేశాడు. "క్యోం సే తుమ్, సువర్ కా బచ్చా" అని వెంకయ్య బయటికొచ్చి ఆ వ్యక్తిని పరిశీలనగా చూశాడు. మరుక్షణంలో ఆ వ్యక్తి తల వొంచేసి నిశ్శబ్దంగా ఏడిచాడు. "రాణాకు పద. ఇవేనా, ఇంకేమైనా గుళ్లో వున్నయ్యా" అని గదమాయించాడు. జవాబు లేదు. వెంకయ్య దార్లో తన ప్రశ్నలకి జవాబు లేకపోయేసరికి రెండు తాపులు కూడా తన్నాడు. అప్పటికీ ఆ వ్యక్తి నోరు మెదల్పకుండా తల వంచేసి నడుస్తున్నాడు.

రెండో ఆట సినిమా వదలిపెట్టేరు. జనం నానా రచ్చ, ఆర్భాటం చేస్తూ బయటికి వచ్చింది. పోలీసు వెంకయ్య, ఘూర్కా ఎవరినో పట్టుకొస్తున్నట్టు చూసి అందరూ పరుగెత్తి చుట్టూ మూగారు. వెంకయ్య పంచాయితీబోర్డు పెట్రోమాక్సు దీపం వెలుతుర్లో ఆ వ్యక్తి మొగం జుట్టుపట్టుకొని పైకెత్తాడు. 'నీవా' అని నిర్ఘాంతపోయి "ఘూగాడైకొడకా, చావు" అంటూ ఎడంకాలితో ఎగిసికుండెమీద తన్నాడు.

మన్నాడు జైల్లో కొడుక్కు పహరా ఇచ్చే పోలీసు వెంకయ్యని చూడటానికి జనం విరగబడివచ్చింది. ★

# ★ కామెడీలో ట్రాజెడీ ★

(14–వ పేజీ తరువాయి)

అయ్యరూ. తలుపు తీస్తావా, రాళ్లెయ్యమన్నావా?

(ముసుగువిగ్రహం వొత్తిగిలుతుంది. ఒకటో రాయి మంచానికీ రెండో రాయి తుంటికీ మూడో రాయి కంటికీ తగుల్తాయి. వెంటనే విగ్రహం లేస్తుంది. మంచం క్రింద మంటుంది. మ్యూజిక్ డైరెక్టరు యుద్ధవిజయ గీతం ట్యూన్ వేస్తాడు)

అయ్యరు: (తలుపు తియ్యకుండానే) ఎవడురా వాడు! రాళ్ళు మీదమీదకు రువ్వినాడు! నడురాత్రి సమయమే! ఎవుడురా ఆ పైత్కారి! ఎవుడురా ఆ ముశ్కాళ్!

(తలుపు 'ధన్'మని తెరుచుకుంటుంది. అయ్యరు వరండాలో కొస్తాడు.)

అయ్యరు: (కంటిన్యూటీ పోకుండా) ఎవుడురా ఆ యిడియట్! ఎవుడురా ఆ ఫూల్!

నాయుడు: ఒరేయ్, మాటలు సరిగ్గా రానీయ్. పైత్కారీ, ఫూల్ అంటే పీక నొక్కెయ్యగలను. ఏమిట్రా నీ నాటకం. ఇంతమందికి మెలుకువొస్తే నీకు రాలేదేం? ఇడియట్!

అయ్యరు: ఏమి చేస్తువురా డామిట్! మెడపట్టి పూడుస్తును!

(ఇక్కడ ఒక చిన్న స్టంటు చేయించాలి. స్టంటు లేకపోతే సినీమాలకి డబ్బు రాదంటారు పెద్దలు, అంటే డైరెక్టర్లు. అయితే స్టంటు మోడరన్‌గా వుండాలి, కత్తులూ, కటార్లూ, తుపాకులూ, బందూకులూ ఏమీ వొద్దు. పోతన్నగారన్నట్టు "సహజంబులగు కరాంజలులు లేవన్న వేళ" వొట్టి చేతులతో నే.)

(యుద్ధం తీవ్రంగా జరుగుతోంది. అయ్యరు అలిసిపోయాడు. అయ్యరు తల నాయుడి చేతిలో వుంది. ఈ సందర్భంలో వెంగళప్ప కొంప్‌కాట్‌కి తగులుకున్న గొడుగుకామ అయ్యరుకి అందిస్తాడు. అయ్యరు కర్ర తీసుకుని 'థాంక్స్' చెప్పి ఆ కర్రతో నాయుడిని కొడతాడు గట్టిగా. నాయుడు "అమ్మో" అంటాడు.)

(జనం చూసి ఆశ్చర్యపోతారు.)

గీతారావు: ఆ దేమిట్రా, నీకోసం యుద్ధంచేస్తున్న నాయుడి కెదురు తిరగావు?

ఆచారి: లేకపోతే అయ్యరు తరవాత వాడిని తన్నడూ!

నాయుడు: (వెంగళప్పకేసి చూసి) *You too Brutus!* హతోస్మి, హతోస్మి. (అంటూ పరిగెడతాడు అయ్యరుని తప్పించుకుని. అయ్యరు వెంటబడతాడు. ముందు నాయుడు, వెనక అయ్యరూ. రెండు సెకన్ల తరవాత అయ్యరు వెనక్కి తిరుగుతాడు.)

(అవతల చీకటి. అమావాస్య. అర్ధరాత్రి. "ఘా ఘా ఘా ఘా" కుక్క మొరుగు. "ఫే ఫే ఫే ఫే" నాయుడిగొంతు. ఫేడవుట్. గడియారం ఠంగు ఠంగున రెండు కొడుతుంది.) ★